## అడల్ట్స్ ఓన్లీ కథ




# అందమైన అనుభవం

గౌతమ్‌కి ఒక్క క్షణం తనేం విన్నాడో అర్థం కాలేదు.

మరుక్షణం తను విన్నది నిజమేనా అని అనుమానం వచ్చింది. కోమలమైన కంఠం. గొంతు తగ్గించి హస్కీ వాయిస్‌తో అడిగింది.

ఆమె తలలోని సంపెంగ పూల పరిమళం అతనికి మత్తెక్కించి ఏదో లోకాల లోకి తీసుకు వెళ్తోంది.

''ఏమంటున్నారు?'' కొంచెం ముందుకు వంగి గుసగుసగా అడిగాడు తనేం విన్నాడో కన్‌ఫర్మ్ చేసుకునేందుకు.

అలా ముందుకు ఒంగడంలో అతని ఛాతీ ఆమె భుజాలని తాకింది. గాలికె గురుతున్న ఆమె ముంగురులు అతని మెడని తాకి గిలిగింతలు పెట్టసాగాయి.

ఒక అపరిచిత వ్యక్తి.. అందునా అంత అందమైన స్త్రీ... ఏమాత్రం పరిచయం లేని తనతో అలా అనడం అతనికి నమ్మశక్యంగా లేదు.

బస్సు చాలా రద్దీగా వుంది.

చీకటిగా వుంది.

నిల్చోవడానికి కూడా స్థలం లేదు.

అయినా గౌతమ్‌కి చాలా సౌకర్యవంతంగా వున్నట్లనిపిస్తోంది. ఆ రద్దీ ఇంకా పెరిగినా ఫరవాలేదనిపిస్తోంది.


అతనికలా అనిపించడానికి కారణం రాడ్ పట్టుకుని అతని ముందు నిల్చున్న లేత పసుపురంగు చుడీదార్ వేసుకున్న ఆ అమ్మాయే!

బస్సెక్కుతుండగా ఒక సారి చూసాడు.

ఎదురుగా వెహికల్స్ వస్తున్నప్పుడల్లా వాటి హెడ్‌లైట్స్ వెలుగులో కనిపిస్తోన్న ఆమె ముఖాన్ని కళ్ళార్పకుండా చూస్తున్నాడు.

'అంత గొప్ప సౌందర్యాన్ని ఇంతకు ముందెప్పుడూ చూడలేదనిపించేంత' అందంగా వుంది. వేషాన్ని బట్టి చూస్తే కాలేజ్ స్టూడెంటో లేక కొత్తగా ఉద్యోగంలో చేరిన యువతో అయివుంటుందని చెప్పచ్చు.

ప్రొద్దున్నెప్పుడో ఇంటినుంచి బయలుదేరిందనడానికి చిహ్నంగా బట్టలు కొంచెం నలిగి వున్నాయి. ముఖంలో దాగని అలసట.



ఆకునూరి మురళీకృష్ణ

ఆ అలసటలో కూడా ఆమె అందంగానే కనిపిస్తోంది.

'అదే అసలైన అందమంటే' అనిపిస్తోంది.

అన్నింటినీ మించి ఆమె కళ్ళు..ఎంతో గొప్ప చిత్రకారుడికి కూడా చిత్రించడానికి సాధ్యం కాదన్నంత అందమైన కళ్ళు.

వుండవలసినంత షార్ప్‌గానే వున్న ముక్కు..

తేనెలూరే పెదాలు..

పాలుగారే బుగ్గలు..

చుడీదార్‌కి ఎక్కువ, చీరకి తక్కువ అనిపించేలాంటి అవయవ సంపద!

బస్సులో ఆమెకీ తనకీ మధ్యన ఎవరూ లేరు. తను కొంచెం ముందుకు జరిగితే ఆమె తనని తాకుతుంది.

ఆమె నవ్విందో లేదో చెప్పడం కష్టం. ఆమె కళ్ళు ఎప్పుడూ నవ్వుతున్నట్లుగానే వుంటాయి.

తనింకా ముందుకు జరగాలా వద్దా అన్న మీమాంసలో కొట్టుకుంటూనే వున్నాడు.

బస్సు మధ్య మధ్యలో ఆగినప్పుడల్లా జనం ఎక్కుతున్నారు, దిగుతున్నారు.

తనకీ ఆమెకీ మధ్య వేరే ఎవరూ రాకుండా తనెంతో చాకచక్యంగా మేనేజ్ చేస్తున్నాడు.

బస్సు దిగేలోగా కనీసం ఆమె చిటికెన వేలైనా తాకకపోతుందా అన్న వెర్రి ఆశ.

ఈలోగా తనేమాత్రం ఊహించలేనట్లుగా ఆమె కొంచెం వెనక్కి జరిగి తన వైపు ఒంగి మెల్లగా తనకి మాత్రమే వినిపించేట్లుగా అంది, ఆ మాట.

''ఏమన్నారూ?'' ఆమె సమాధానం చెప్పకపోవడంతో మళ్ళీ రెట్టించి అడిగాడు.

ఎదురుగా వస్తున్న వాహనం వెలుగులో ఆమె తనవైపు చురుగ్గా చూడడం కనిపించింది.

''వచ్చే స్టేజిలోనే నేను దిగాలి. మీకిష్టమైతే మీరు కూడా నాతోపాటు దిగండి'' మళ్ళీ చెప్పిందామె గుసగుస లాడుతున్నట్లుగా.

గౌతమ్ గుండె ఒక్కసారి ఆగి మళ్ళీ కొట్టుకోవడం మొదలుపెట్టింది.

ఆమె నుంచి వస్తూన్న సంపెంగపూల పరిమళంకన్నా మత్తెక్కించేట్లుగా వున్నాయి ఆమె మాటలు!

ఆమె అడిగినట్లుగా ఆమెతోపాటూ వచ్చే స్టేజిలో దిగిపోతే?

ఆ ఆలోచనకే అతని నరాలు వేడెక్కిపోతున్నాయి.

ఎక్కడికి తీసుకెళ్తుందామె తనని?

తన ఇంటికి తీసుకువెళ్తుందా?

## వెన్నెల వాన

**ప్రవాసభారతీయురాలైన పార్వతి మెల్టన్ ఇక బిజీ అయ్యే అవకాశాలున్నాయంటున్నారు జనం. 'వెన్నెల' చిత్రంతో అందరి దృష్టిలోకొచ్చిన ఈ భామ ఇప్పుడు నిర్మాతలకి ఛాయిస్ అయింది. ఎప్పుడూ కొత్త అమ్మాయిల కోసం వేటాడే మన నిర్మాతలు ఇప్పుడు పార్వతిమెల్టన్‌తో కలిసి రెండు మూడు సినిమాలు చేయాలని సంకల్పిస్తున్నారు. ఎన్ని ఆఫర్లు వచ్చినా మంచి కథకి, దర్శకులకే తన ప్రాధాన్యత అంటోందీ వెన్నెలసోన.**

తన వెనుక రద్దీగా వున్నా కూడా సభ్యత కోసం ముందుకు జరగకుండా ఒక అడుగు దూరంలోనే వుండిపోయాడు ఇంతసేపూ, ఆమె సౌందర్యాన్ని దూరం నుంచే ఆస్వాదిస్తూ.

ఆమె వేసుకున్న చున్నీ గాలికి ఎగిరి అలవోకగా తనని తాకినప్పుడల్లా గుండె ఝల్లుమంటున్న ఫీలింగ్. శరీరంలో ఏదో అలజడి..శరీరంలోని ప్రతి కణమూ ముందుకు జరగమని ధర్నా చేస్తున్నట్లనిపిస్తోంది.

అయినా నిగ్రహించుకుని అలాగే నిల్చున్నాడు.

తను తదేకంగా ఆమెనే చూడడం ఆమె గమనించింది.

ఒకటి రెండుసార్లు తనని పరిశీలనగా చూసింది.

చూపులు కలుసుకున్నాయి.

తను ధైర్యం చేసి పలకరింపుగా నవ్వేసాడు.



ఆమె ఒంటరిగా వుంటోందా లేక ఇంట్లో ఇంకెవరైనా వుండి వుంటారా?

ఎవరూ లేకపోతే ఇంట్లో ఏకాంతంగా చలి రాత్రి ఆమే... తనూ!

అతని ఊహలు ఎక్కడెక్కడో విహరిస్తున్నాయి.

ఆమెవంక ఓసారి పరిశీలనగా చూసాడు. నిండు యవ్వనం తొణికిసలాడుతున్న ఆమె అందాలు తనని సవాలు చేస్తున్నట్లు..తనలోని కోరికని రెచ్చగొడుతున్నట్లనిపిస్తున్నాయి.

శరీరంలో అంతకుముందు లేని అలజడి..

ఈసారి ఏమాత్రం సంశయించకుండా కొంచెం ముందుకు జరిగాడు.

బస్సు కుదుపులకి ఆమె శరీరం తనని తాకినప్పుడల్లా ఒంట్లోకి విద్యుత్ ప్రవహిస్తున్న అనుభూతి.

రాడ్‌ని పట్టుకున్న తన చేతుల్ని కొంచెం ముందుకు జరిపాడు.

లేత తమలపాకు తొడిమల్లా తగిలాయి ఆమె చేతి వేళ్ళు.

ఆ మాత్రం స్పర్శకే అతని నరాలు జివ్వుమన్నాయి.

మరింత ముందుకు జరగమని, ఆమెని అల్లుకుపోమని శరీరం తొందర చేస్తోంది.

ఎదురుగా వస్తోన్న వాహనాల వెలుగులో ఎర్రగా మెరుస్తున్న ఆమె పెదవులని చూస్తూ ఆ అధరామృతం రుచెలా వుంటుందా అని ఊహించసాగాడు. ఊహిస్తున్నకొద్దీ ఆ అనుభవం ఎంతో అద్భుతమైనదిగానూ, అపురూపమైనదిగానూ అనిపించసాగింది అతనికి. ఆమె మాత్రం అదేమీ పట్టనట్లుగా మాటి మాటికీ ఒంగి కిటికీలోంచి తను దిగవలసిన స్టేజీ వస్తోందేమోనన్ని చూసుకుంటోంది.

ఆమె అలా ఒంగినప్పుడల్లా తన శరీరానికి ఆమె అందాల తాకిడి పెరిగి నిలవలేకపోతున్నాడు గౌతమ్.

''వచ్చేసింది'' అందామె తనకి తానే చెప్పుకుంటున్నట్లు. గబగబా జనాలని తప్పించుకుంటూ ముందుకు నడవసాగింది.

గౌతమ్ కూడా మంత్రముగ్ధుడిలా ఆమె వెనుకే నడిచాడు. బస్ ఆగింది. ఆమె క్రిందకి దిగింది.

వెనుకే గౌతమ్ కూడా గబగబా దిగేసాడు. లేటయితే ఎక్కడ మిస్సయిపోతాడో అన్నట్లుగా.

తన వెనుకే బస్సు దిగిన గౌతమ్‌ని చూసి రిలీఫ్‌గా నవ్వింది ఆమె ''థాంక్యూ'' అంటూ.

''ఎందుకు థాంక్స్?'' అన్నాడు గౌతమ్ చలికి జేబులో చేతులు పెట్టుకుంటూ.

ఆమె కూడా చున్నీని తలమీద నుంచి కప్పుకుంది చలికి తట్టుకోవడం కోసమన్నట్లుగా. మేలి ముసుగు వేసుకున్న యువరాణిలా కనిపించిందతనికామె ఆ క్షణంలో.

''నేను అడగ్గానే నాతోపాటూ దిగినందుకు- థాంక్స్'' అందామె. గౌతమ్ నవ్వాడు.

''అడగడమేమిటి? మీరు ఆజ్ఞాపిస్తే ధిక్కరించిన వాడు అసలు మగాడే కాదు నా దృష్టిలో'' అన్నాడు నవ్వుతూనే. ఆమె అందంగా సిగ్గుపడింది.

''ఎక్కడ మీ ఇల్లు?'' అడిగాడు గౌతమ్ చుట్టూ చూస్తూ. అక్కడ బస్‌స్టాప్ అయితే వుంది గానీ, చుట్టూ ఇళ్ళేమీ కనబడడం లేదు. ఎక్కడా జనసంచారం కూడా లేదు.

''అదిగో.. అక్కడ లైట్లు కనిపిస్తున్నాయే.. అదే మా కాలనీ.. ఇక్కడికి కిలోమీటరు పైనే దూరం వుంటుంది ఈ అడ్డదారిగుండా నడవాలి'' అంది దూరంగా చూపిస్తూ.

''పదండి'' అన్నాడు గౌతమ్ నడుస్తూ.

పైనుంచి శరత్కాలపు చంద్రుడు వెన్నెల కురిపిస్తున్నాడు.

గాలి చల్లగా వీస్తూ గిలిగింతలు పెడుతోంది.

వెన్నెల వెలుగులో ఆమె మరింత అందంగా కనిపిస్తోంది.

ఆమెతో పొందబోయే అనుభవాన్ని ఊహించుకుంటుంటే గౌతమ్‌కి ఎంతో ఉద్వేగంగా వుంది. ఆమె దగ్గరగా జరిగి ఆమె చేతిలో చేయి వేసి ఒకరినొకరు హత్తుకుంటూ నడవాలనిపిస్తోందతనికి.

చలీ.. వెన్నెలా మరింత తొందరపెడుతున్నాయి. అయినా అతను ఎందుకో చొరవ చూపలేకపోతున్నాడు. 'ఇలాంటి వ్యవహారాలు బొత్తిగా అలవాటు లేకపోవడం వల్లే ఈ బాధ..' తనని తనే తిట్టుకోసాగాడు. ఆమె మాత్రం అదేం పట్టనట్లుగా గబగబా నడుస్తోంది.

''మీ పేరు?'' అడిగాడు గౌతమ్ ఉత్సుకతగా.

''అభినేత్రి'' చెప్పిందామె.

''చాలా బావుంది మీ పేరు. బైదిబై నా పేరు గౌతమ్. ఇంజనీర్‌ని. మీరేం చేస్తున్నారు?'' అడిగాడు.

''ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో యాక్టింగ్‌లో డిప్లొమా చేస్తున్నాను''

''ఇంట్రస్టింగ్.. మీరుగానీ ఆర్టిస్టయ్యారంటే.. నో డౌట్.. జనాలు మీకోసం సినిమా హాళ్ళ ముందు క్యూలు కడతారు''

''థాంక్యూ'' సిగ్గుపడుతూ నవ్వింది.

''మీకు దెయ్యాలున్నాయన్న నమ్మకం వుందా?'' కొంతసేపు మౌనంగా నడిచాక హఠాత్తుగా అడిగిందామె.

ఉలిక్కిపడ్డాడు గౌతమ్ ఆ ప్రశ్నకి.

హఠాత్తుగా ఆ ప్రస్తావనెందుకు తీసుకు వచ్చింది? 'అసలెవరీమె?' మొదటిసారిగా అనుమానం వచ్చింది గౌతమ్‌కి.

అతని మనసులో ఎన్నెన్నో ప్రశ్నలు.

''ఎందుకడిగారలా?'' భయపడుతూ అడిగాడు.

''ఊరికే అడిగాను చెప్పండి''

''నమ్మకం మాట అలా వుంచండి... ముందు భయం!'' అన్నాడు.

ఆమె నవ్వింది. ''నాక్కూడా భయమే'' అంది అతనికి కొంచెం దగ్గరగా జరుగుతూ.

''హమ్మయ్య...'' అనుకుని ఊపిరి పీల్చుకున్నాడు గౌతమ్. 'తనకి దగ్గర జరగడానికి ఒక సాకు చూపిస్తోందన్నమాట. తనింకా ఏంటో అనుకుని హడలిపోయాడు' అనుకున్నాడు రిలీఫ్‌గా.

తనకి దగ్గరగా జరిగిన ఆమె భుజాలు నడుస్తున్నప్పుడు తనకి రాసుకుంటుంటే ఆ స్పర్శకి తన్మయత్వం చెందసాగాడు.

మళ్ళీ ఊహ లోకంలో విహరించడం మొదలు పెట్టాడు. అంతలోనే-

''అదిగో.. మా ఇల్లు..'' అందామె ఆనందంగా.

గౌతమ్‌కి ఉద్వేగం ఎక్కువై గుండె కొట్టుకునే వేగం పెరిగింది ఆమె గేట్ తీసి లోపలికి అడుగు పెడుతుంటే. అంతలోనే అతనేమాత్రం ఊహించనట్లుగా ఇంట్లోంచి బిలబిలమంటూ ఎవరెవరో బయటికి వచ్చేసారు.

''హమ్మయ్య.. వచ్చేసావా!''

''సమయానికి ఇంట్లో ఫోన్ కూడా పాడైపోయింది. నువ్వు రావడం లేటైపోయేసరికి ఎంత కంగారు పడిపోయామనుకున్నావ్?''

''మీ అన్నయ్య అపుడే మీ ఇన్‌స్టిట్యూట్‌కి బయలుదేరి వెళ్ళేరు''

''అత్తా... అత్తా.. నాకు క్యాడ్‌బరీస్ తెచ్చావా?''

అంటూ గోల గోలగా మాటలు!

గౌతమ్‌కి ఒక్క-క్షణం జరుగుతున్నదేమిటో అర్థం కాలేదు. తను ఊహించుకున్నదొకటి.. ఇక్కడ జరుగుతున్నదింకొకటి.

అభినేత్రి అందర్నీ కామ్‌గా ఉండమని చెప్పి గౌతమ్‌ని చూపిస్తూ అందరికీ పరిచయం చేసింది.

''ఈయన గౌతమ్. నా స్నేహితుడు. బస్సు దిగి చీకట్లో నేనొక్కదాన్నే ఇంటికి రావడానికి భయపడతానని నేను వద్దన్నా వినకుండా నాతో పాటూ దిగిపోయి నన్ను ఇంటి దగ్గర దిగబెట్టారు'' గౌతమ్ షాకయ్యాడామె మాటలకి.

అంతా గౌతమ్‌ని చుట్టేసారు.

''చాలా థాంక్స్ బాబూ.. నీలాంటి ఫ్రెండ్సు వుండడం మా అభినేత్రి అదృష్టం. నిన్నెప్పుడూ చూసినట్లు లేదు మా అభి నీకెలా పరిచయం?'' అంటూ ప్రశ్నలతో ముంచెత్తేసారు.

గౌతమ్‌కి జరిగినదేమిటో నెమ్మది నెమ్మదిగా అర్థమౌతోంది. ఒంటరిగా బస్టాపు నుంచి రెండు కిలోమీటర్లు నడవడానికి భయపడి, తనని రెచ్చగొట్టి తనతో పాటూ బస్సు దిగేలా చేసింది. తనని చూసి నవ్వడం, హస్కీవాయిస్‌తో మాట్లాడడం.. అంతా నటన!

తనేమో ఫూల్‌లా ఆమెతో పాటూ వచ్చేసాడు!

'ఛ..' అనుకున్నాడు.

అతను వద్దంటున్నా వినకుండా అందరూ లోపలికి తీసుకెళ్ళి టిఫిన్ కాఫీలిచ్చి అతిథిమర్యాదలు చేసారు. జరుగుతున్న తతంగాన్నంతా దొంగలా నవ్వుతున్న కళ్ళతో చూస్తోంది అభినేత్రి.

అతను వెళ్ళిపోతుంటే గేట్ దాకా వచ్చి సాగనంపుతూ అందామె.

''కోర్సులో భాగంగా ఇవాళొక హారర్ సినిమా చూడాల్సొచ్చింది. అనుకోకుండా లేటయిపోవడంతో చీకట్లో ఒక్కదాన్నే నడిచి రావడానికి ఇంకా భయం వేసింది. బస్సులో.. మిమ్మల్ని చూసాను. నాటకం ఆడాను. మిమ్మల్ని నిరాశపరిచినందుకు సారీ..'' అంది.

గౌతమ్ ఒక్క-క్షణం మౌనంగా వుండిపోయాడు. తర్వాత నెమ్మదిగా అన్నాడు.

''నిజానికి నేను ఊహించుకున్న అనుభవం కన్నా ఈ అనుభవం చాలా బావుంది. అందమైన అమ్మాయితో ఆ అనుభవంకన్నా స్నేహం ఇంకా బావుంటుందని మీ ద్వారా తెలుసుకున్నాను. థాంక్యూ..'' అతని మాటలని సంభ్రమంగా వింటూండిపోయింది అభినేత్రి.

☆